TGTEL/25/A0827
# ప్రజా దివాన్
తెలుగు దినపత్రిక
prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
సెల్ : 9440060406
నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 162 | శనివారం 06-06-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 8 వెల 3 /-

# పాలమూరు-రంగారెడ్డి పనులతో కేసీఆర్ ఇంట్లో కనకవర్షం:

## సీఎం రేవంత్‌రెడ్డి



- పాలమూరు-రంగారెడ్డి పనులపై సీఎం సమీక్ష
- కేసీఆర్‌పై రేవంత్‌రెడ్డి తీవ్ర విమర్శలు
- కమీషన్ల పేరిట వేల కోట్లు దోపిడీ ఆరోపణ
- ఒక్క ఎకరాకూ నీళ్లు ఇవ్వలేదని వ్యాఖ్య
- ప్రాజెక్టులకు రూ.22 వేల కోట్లు ఖర్చు
- భూసేకరణ వేగవంతం చేస్తామని హామీ
- పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని వెల్లడి

కరివెన: బీఆర్‌ఎస్ హయాంలో కమీషన్ల పేరిట రూ.వేల కోట్లు కొల్లగొట్టి ఒక్క ఎకరాకూ నీళ్లివ్వలేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రాజెక్టులను సందర్శిస్తున్న సీఎం.. రెండోరోజు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించారు. అనంతరం కరివెన రిజర్వాయర్ వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "ఉమ్మడి జిల్లాలో జూరాల మినహా అన్ని ప్రాజెక్టులూ పెండింగ్‌లో ఉన్నాయి. ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కూడా జరగలేదు. పంపులు, లిఫ్ట్ పనుల్లో అవినీతిపై మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి ఏళ్ల తరబడి పోరాడారు. జిల్లా నలుమూలలా తిరిగి ప్రాజెక్టు పనులను కొలిక్కి తెచ్చే ప్రయత్నం చేస్తున్నా. 2లో

## దేశంలో కొందరు నిరాశావాదులు ఉన్నారు

- అత్మనిర్భర్ భారత్', దేశ దృఢ సంకల్పన్ని విమర్శిస్తుంటారు
- సూరత్ సభలో రాహుల్‌పై ప్రధాని మోడీ పరోక్ష విమర్శలు



దేశంలో కొందరు నిరాశావాదులు ఉన్నారనీ, 'అత్మనిర్భర్ భారత్' ప్రచారాన్ని, దేశ దృఢ సంకల్పన్ని విమర్శించడమే వీళ్ల పనిగా పెట్టుకున్నారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపైన, కాంగ్రెస్ పార్టీపైనా ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. ఇతర దేశాలపై ఆధారపడం వల్ల ఏ దేశం తాను నిజంగా సాధించాల్సిన అభివృద్ధిని అందుకోలేదన్న విషయాన్ని వీరు విస్మరిస్తున్నారని విమర్శించారు. గుజరాత్‌లోని సూరత్‌లో శుక్రవారంనాడు జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోడీ మాట్లాడారు.

పేజి 2లో ▶

## మేం అధికారంలో ఉన్నప్పుడు పేపర్ లీక్‌లు జరగలేదే?: కేజ్రీవాల్

- పేపర్ లీక్‌లపై కేజ్రీవాల్ విమర్శలు
- భాజపా పాలిత రాష్ట్రాలపై ప్రశ్నలు
- ఆప్ పాలనలో లీక్‌లు లేవని వ్యాఖ్య
- సీబీఎస్‌ఈ కాంట్రాక్ట్‌పై ఆరోపణలు
- విద్యార్థుల భవిష్యత్తుపై ఆందోళన
- యువత నిరసనలకు పిలుపు
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్
- పేపర్ లీకేల అరికట్టాలని విజ్ఞప్తి


2లో

## పర్యావరణంతో సంబంధం లేదని అనలేం


2లో

## కోహెడలో ఫ్రూట్ మార్కెట్‌కు శంకుస్థాపన

- సీఎం రేవంత్‌రెడ్డి శనివారం పర్యటన
- 239 ఎకరాలు మార్కెట్ కోసం కేటాయింపు
- అంతర్జాతీయ సదుపాయాలతో మార్కెట్ నిర్మాణం
- ఎరువుల కొరతపై మంత్రి వ్యాఖ్యలు
- దిగుమతి సుంకాల తగ్గింపుపై ఆందోళన
- రైతులకు నష్టం జరుగుతోందని విమర్శ
- రైతుల ఖాతాల్లో రూ.లక్ష కోట్లు జమ


2లో

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

### ప్రజాప్రతినిధులతో కలసి రామ్మోహన్ సైకిల్ ర్యాలీ



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరికీ కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరి జీవితంలో ముఖ్యమైనది పర్యావరణ మన్నారు. పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులతో కలిసి సైకిల్ ర్యాలీలో కేంద్రమంత్రి పాల్గొన్నారు. అనంతరం రామ్మోహన్ మాట్లాడుతూ... పర్యావరణ ప్రభావం మనం పీల్చే గాలి, తాగే నీరు, తినే ఆహారం మీద ఉంటుందన్నారు. చిన్న వయసు నుంచే పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారించాలని తెలిపారు. ప్రధాని మోదీ గత 12 సంవత్సరాలుగా స్వచ్ఛభారత్ కార్యక్రమం చేస్తున్నారని కేంద్ర మంత్రి అన్నారు. ప్రధానిని ఆదర్శంగా తీసుకొని దేశ వ్యాప్తంగా స్వచ్ఛభారత్ కొనసాగుతోందన్నారు. మోదీ చేపట్టిన స్వచ్ఛభారత్‌ను ఆదర్శంగా తీసుకుని సీఎం చంద్రబాబు స్వచ్ఛఆంధ్రా కార్యక్రమం చేపట్టారని చెప్పారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని పిల్లలకు కూడా అలవాటు చేయాలన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని అన్నారు. పేజి 2లో ▶

## మంజీరా నదిలో స్నానానికి దిగి ముగ్గురి మృతి



బాన్సువాడ గ్రామీణం: కామారెడ్డి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. మంజీరా నదిలో స్నానానికి దిగిన నలుగురు ప్రమాదవశాత్తు నీట మునిగి గల్లంతయ్యారు. స్థానికులు గాలింపు చేపట్టగా.. ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి. పేజి 2లో ▶

## మెగా డీఎస్సీలో ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించలేదు: ఏపీ అధికారులు


2లో

# 2.5కోట్ల సీడ్ బాల్స్ తయారు చేయడమే లక్ష్యం:

## డిప్యూటీ సీఎం పవన్



విజయవాడ: ఈ నెల 15 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 2.5కోట్ల సీడ్ బాల్స్ తయారు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ప్రతి సీడ్ బాల్‌కు ఒక చెట్టును సృష్టించగలిగే శక్తి ఉంటుందన్నారు. ఎన్టీఆర్ జిల్లా మూలపాడు బటర్‌ఫ్లై పార్క్‌లో ఏర్పాటు చేసిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి సీడ్‌బాల్స్ తయారు చేశారు. "ప్రతి చెట్టు వాతావరణ మార్పుల ప్రభావం నుంచి భూమిని కాపాడుతుంది. సీడ్ బాల్స్‌ను అడవులు, కొండ ప్రాంతాలు, నదీ తీరాల్లో వెదజల్లే ఏర్పాటు చేస్తున్నాం. మనుషులు వెళ్లలేని ప్రాంతాల్లో డ్రోన్ సాయంతో సీడ్ బాల్స్‌ను జల్లుతాం. మొక్కల సంరక్షణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి. మొక్కలు నాటడం అలవాటుగా చేసుకోవాలి. నాటడమే కాదు.. వాటిని సంరక్షించడం కూడా కీలకమే" అని పవన్ కల్యాణ్ అన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




TGTEL/25/A0827
ప్రజా దివాస్
తెలుగు దినపత్రిక
prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతాయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా...? అయితే రండి... అక్షరాన్ని ఆయుధంగా విధంగా రాద్దాం..
సెల్ : 9440060406
నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 162 | శనివారం 06-06-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 8 వెల 3 /-

# సంపాదకీయం

## స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా... ఏపీఈఎంసీఎల్ సుస్థిర అడుగులు




అభివృద్ధి అంటే కేవలం రహదారులు, పరిశ్రమలు, పెట్టుబడులు మాత్రమే కాదు... పర్యావరణాన్ని కాపాడుతూ భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించడం కూడా అంతే ముఖ్యమైన బాధ్యత. ఈ దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి నాయకత్వంలో సుస్థిర అభివృద్ధి దిశగా వడివడిగా అడుగులు వేస్తోంది. ఆ అభివృద్ధిలో పరిశ్రమలది కూడా కీలక పాత్ర. అందుకే చంద్రబాబు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను ప్రోత్సహిస్తూ పెట్టుబడుల దిశగా పలు పరిశ్రమలను ఆహ్వానిస్తున్నారు. అలాగే పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యం ఇస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో పర్యావరణహిత విధానాలు మరింత వేగవంతంగా అమలవుతున్నాయి. వారిరువురి ఆధ్వర్యంలో ఎన్నో పరిశ్రమలు మన రాష్ట్రంలోకి వచ్చి, అటు అభివృద్ధికీ ఇటు ఉపాధి కల్పనకూ దోహదం చేస్తున్నాయి.

అయితే, ఆ పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలను సమర్థంగా నిర్వహించడమన్నది సవాళ్లతో కూడుకున్న పని. ఆ వ్యర్థాలను ఇష్టానుసారంగా నదుల్లో వదిలేయడం, నేలపైన పారబోయడం వల్ల పర్యావరణానికి జరిగే హాని అంతా ఇంతా కాదు. ఆ దుష్ప్రభావాలను మనమే అనుభవించాల్సి ఉంటుంది. అందుకే పారిశ్రామిక వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించడానికి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఈఎంసీఎల్)ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. పారిశ్రామిక, హానికర వ్యర్థాలను సేకరించి, సురక్షితంగా నిర్వహణ ప్లాంట్లకు తరలించేలా చూడటమే ఈ కార్పొరేషన్ ప్రాథమిక విధి.

గత ఆర్థిక సంవత్సరంలో 6.32లక్షల టన్నుల ప్రమాదకర వ్యర్థాలను డంపింగ్ యార్డులు, రీసైక్లింగ్ యూనిట్లు, సిమెంట్ పరిశ్రమలకు కో--ప్రాసెసింగ్ కోసం తరలించడం విశేషం. అదేవిధంగా 21.05 లక్షల కిలోలీటర్ల ద్రవ వ్యర్థాలను శుద్ధి కేంద్రాలకు పంపగా, 1.02 కోట్ల టన్నుల ఫ్లై యాష్‌ను ఇటుక తయారీ, సిమెంట్ పరిశ్రమల్లో వినియోగించేలా సమన్వయం చేసింది ఏపీఈఎంసీఎల్. అలాగే 43.61 లక్షల కిలోలీటర్ల శుద్ధి చేసిన వ్యర్థ జలాలను ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నుంచి సముద్రంలోకి వదిలింది. ఇవి కేవలం గణాంకాలు మాత్రమే కావు... పర్యావరణ పరిరక్షణలో రాష్ట్రం తీసుకుంటున్న బాధ్యతాయుత చర్యలకు నిదర్శనం. గతంలో నియంత్రణ లేకుండా పారబోసిన పారిశ్రామిక వ్యర్థాలపై ఇప్పుడు డిజిటల్ మానిటరింగ్ వ్యవస్థలు అమల్లోకి రావడం పెద్ద మార్పు. ఏపీఈఎంసీఎల్ అభివృద్ధి చేసిన ఏపీ ఆన్‌లైన్ వేస్ట్ ఎక్స్ఛేంజ్ పోర్టల్ ద్వారా వ్యర్థాల సేకరణ నుంచి ప్రాసెసింగ్ ప్లాంట్లకు తరలించే వరకు ప్రతి దశను రియల్ టైమ్‌లో పర్యవేక్షిస్తున్నారు. వ్యర్థాలను తరలించే వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ అమలు చేయడం ద్వారా అక్రమ డంపింగ్‌కు అడ్డుకట్ట పడుతోంది.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర విజన్--2047కు అనుగుణంగా ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ పర్యావరణ అనుకూల మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తోంది ఏపీఈఎంసీఎల్. పర్యావరణ పరిరక్షణను అభివృద్ధితో సమన్వయం చేస్తూ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్‌ను అందించాలనే ప్రభుత్వ సంకల్పానికి ఏపీఈఎంసీఎల్ ఒక బలమైన వేదికగా నిలుస్తోంది. సర్క్యులర్ ఎకానమీని ప్రోత్సహించడమే అందుకు నిదర్శనం. అందుకే 'వేస్ట్ టు వెల్త్' భావనతో వ్యర్థాలను వనరులుగా మార్చే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తోంది.

వ్యర్థ జలాలను శుద్ధి చేశాక నీటి వనరుల్లోకి వదిలేలా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి చేపట్టిన పటిష్ఠ ఏర్పాట్లలో కీలకమైంది మెరైన్ అవుట్ ఫాల్ ప్రక్రియ. అంటే పరిశ్రమల్లోని ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లలో వ్యర్థ జలాలను శుద్ధి చేశాక నదులు, సముద్రాల్లోకి వదిలేయడం. అందుకోసం ఏపీఈఎంసీఎల్ మెరైన్ అవుట్ ఫాల్ యాప్‌ను రూపొందించింది. ఫార్మా, ఇతర రసాయన వ్యర్థాలను విడుదల చేసే పరిశ్రమలు... వ్యర్థ జలాల నమూనాలను సేకరించడానికీ, వాటి ఫలితాలను తెలుసుకోవడానికీ, ఆ జలాలను నదులు, సముద్రాల్లో వదలడానికి ఈ యాప్ ద్వారానే ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలిని సంప్రదిస్తాయి. ఎంతో పారదర్శంగా జరిగే ఈ ప్రక్రియకు కావాల్సిన సాంకేతికతను అందించి అటు పరిశ్రమలకూ, ఇటు పర్యావరణానికి ఏపీఈఎంసీఎల్ తన వంతు కృషి చేస్తోంది. అంతేకాదు, ఈ వ్యవస్థ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది. కొన్ని పరిశ్రమలకు వ్యర్థ జలాలను శుద్ధి చేసే ప్లాంట్లు ఉన్నాయి. అలా లేని వాటికోసం ప్రైవేటుగా నిర్మించిన కామన్ ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఉన్నాయి. అయినా ఏపీఈఎంసీఎల్ ఔత్సాహిక పరిశ్రమల కోసం సొంతంగా ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను నిర్మించే దిశగా ప్రణాళికలు వేసుకుంది.

నిర్వహణ పరంగా పరిశ్రమలు కావచ్చు, కాలుష్య నిబంధనల మానిటరింగ్ విషయంలో ప్రభుత్వం కావచ్చు... ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా, దాని ఫలితం ఎందరో సామాన్యుల ప్రాణాలు గాలిలో కలిసిపోవడమే. అందుకు ఉదాహరణే గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా విశాఖలోని ఎల్జీ పాలిమర్స్ ఘటన. దానివల్ల ఎందరో అమాయకులు బలయ్యారు. అలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని ఏపీఈఎంసీఎల్ నిరంతరం శ్రమిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా ఈ కార్పొరేషన్‌కు అండగా ఉంటూ పరిశ్రమలకు ఊతమిస్తున్నారు. కాబట్టే ఆయా పరిశ్రమల యజమానులు మెరుగ్గా తమదైన రంగంలో రాణించగలుగుతున్నారు. పెట్టుబడులు, పారిశ్రామికాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ... ఈ మూడు పరస్పర విరుద్ధాలు కావని, సమన్వయంతో ముందుకు తీసుకెళ్లవచ్చని చంద్రబాబు ప్రభుత్వం మరోసారి నిరూపిస్తోంది. పరిశ్రమలకు 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'ను ప్రోత్సహిస్తూనే కాలుష్య నియంత్రణలో కఠిన ప్రమాణాలు అమలుచేయడం సమతుల అభివృద్ధికి సంకేతం. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రకృతిని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిదీ. ప్రభుత్వం రూపొందిస్తున్న హరిత విధానాలకు ప్రజల భాగస్వామ్యం కూడా తోడైతేనే స్వచ్ఛమైన, సుస్థిరమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణం సాధ్యమవుతుంది. సాంకేతికత, పారదర్శకత, పర్యావరణ బాధ్యత... ఈ మూడు సూత్రాలతో ముందుకు సాగుతున్న ఏపీఈఎంసీఎల్ రాష్ట్రానికి ఒక గ్రీన్ గ్రోత్ మోడల్‌గా నిలుస్తోంది.

# కోహెడలో ఫ్రూట్ మార్కెట్‌కు శంకుస్థాపన

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కోహెడలో పండ్ల మార్కెట్ నిర్మాణానికి శనివారం సాయంత్రం 5గంటలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేస్తారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సీఎం పర్యటనకు సంబంధించి ఏర్పాట్లు పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర రైతుల అవసరాలకు అనుగుణంగా అంతర్జాతీయ సదుపాయాలతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మిస్తామని చెప్పారు. మార్కెట్ కోసం 239 ఎకరాలు ఇచ్చిన రైతులకు ధన్యవాదాలు తెలిపారు.

పశ్చిమాసియా యుద్ధం వల్ల ఎరువుల కొరత వచ్చింది. అంతర్జాతీయ పరిస్థితుల వల్ల వ్యవసాయరంగంలో కొన్ని సమస్యలు వస్తున్నాయి. ఇటీవల కేంద్రప్రభుత్వం పత్తి, పామాయిల్ దిగుమతిపై సుంకాలు తగ్గించింది. దిగుమతి సుంకాలు తగ్గించడం వల్ల మనదేశంలోని రైతులకు నష్టం కలుగుతోంది. పామాయిల్, పత్తి తక్కువ ధరకు వస్తున్నాయని వ్యాపారులు విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటారు. డీజిల్ సరఫరాల సరిగా లేకపోవడం వల్ల ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు ఎదుర్కొన్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.లక్ష కోట్లు జమ చేసింది" అని మంత్రి తెలిపారు.

# దేశంలో కొందరు నిరాశావాదులు ఉన్నారు

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీ అలజడలు, అస్థిరతను వ్యాప్తి చేయడం ద్వారా అవకాశాలు పొందాలని కోరుకుంటోందని, అయితే దేశ ప్రజలకు వీరి పన్నాగాలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ వస్తున్నారని ప్రధాని అన్నారు. 'గుజరాత్ ప్రజలు కాంగ్రెస్ పార్టీని అడ్రెస్ లేకుండా చేసారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న చోట్ల కూడా వారి అవకతవకల పాలనపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారు. ఇటీవల హిమాచల్ ప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే ఇందుకు ఉదాహరణ. అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నప్పటికీ ఆ పార్టీ దారుణమైన ఓటమి చవిచూసింది. కాంగ్రెస్ అవకతవకల పాలనను హిమాచల్ ప్రజలు తిప్పికొట్టారు. దీనికి ముందు హర్యానాలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయింది. పంజాబ్ ప్రజలు కూడా ఆ పార్టీకి స్పష్టమైన సందేశం ఇచ్చారు. అల్లకల్లోలంలో అవకాశాలు వెతుక్కోవడం అనే కాంగ్రెస్ రాజకీయం ఎప్పటికీ పనిచేయదు' అని మోదీ అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, అందుకే ముఖ్యమంత్రిని కూడా మార్చాల్సి వచ్చిందని

ఇటీవల అక్కడ జరిగిన పరిణామాలపై మోదీ వ్యాఖ్యానించారు. దేశ ప్రజలు తమ కలలు, ఆకాంక్షలను కార్యరూపంలోకి రావాలనే పట్టుదలతో ఉన్నారని, దేశ ప్రజల సమష్టి సంకల్పంతో ఏదైనా సాధించవచ్చని అన్నారు. ఇటీవల కాలంలో అనేక సంక్షోభాలను ప్రపంచం ఎదుర్కొందని, తొలుత కోవిడ్ సంక్షోభం, ఆ తర్వాత ఇంధన సంక్షోభం కుదిపేసిందని అన్నారు. పెట్రోల్ ధరల్లో నిలకడ లేకపోవడం, సప్లయ్ చైన్స్ కుప్పకూలడం వంటివి చోటచేసుకున్నాయని, అయితే ప్రతి సంక్షోభాన్ని 140 కోట్ల మంది ప్రజలు సమష్టిగా ఎదుర్కోవడం తనకెంతో తృప్తినిచ్చిందని అన్నారు. గుజరాత్ పర్యటనలో భాగంగా సూరత్‌లో రూ.18,800 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు.

# పర్యావరణంతో సంబంధం లేదని అనలేం

మొదటిపేజీ తరువాయి

**పరిరక్షణ బాధ్యత అందరిదీ అని గుర్తించాలి**

**కృష్ణకాంత్ పార్క్‌లో మొక్కలు నాటిని మంత్రి పొన్నం**

ప్రపంచ పర్యావరణ దినోత్సవంతో నాకు సంబంధం లేదని ఎవ్వరూ అనుకోవద్దని హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అశోక చక్రవర్తి ఆనాడు మొక్కలు నాటారని.. ఈరోజు కూడా అది జ్ఞాపకం చేసుకుంటామని అన్నారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను నాటాలని కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కృష్ణకాంత్ పార్క్‌లో హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కలు నాటారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో భాగంగా 12 రోజుల పాటు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఢిల్లీ కాలుష్యపు కోరల్లో చిక్కుకుందని మంత్రి తెలిపారు. హైదరాబాద్‌లో అలాంటి పరిస్థితి రావొద్దని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందన్నారు. వాహనాల వాడకం వల్ల పొల్యూషన్‌ను తగ్గించి పర్యావరణాన్ని కాపాడొచ్చన్నారు. భవిష్యత్తులో వర్షాలు రాకుండా ఉండే పరిస్థితి ఏర్పడుతుందని.. అందరూ నీటిని ఆదా చేయాలని సూచించారు. బోర్లు వేస్తే నీరు వచ్చే పరిస్థితులు లేవన్నారు. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి ఇంట్లో మొక్కలు నాటుకోవాలని కోరారు. ఎ÷-లాస్టిక్‌ను నియంత్రించాలని అన్నారు. భూమిలో కలిసి పోయే వ్యర్థాలను వాడితే మంచిదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, హైదరాబాద్ కలెక్టర్ ప్రియాంక ఆలా, జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్, ఫారెస్ట్ డిపా÷-టం÷-మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# మంజీరా నదిలో స్నానానికి దిగి ముగ్గురి మృతి

మొదటిపేజీ తరువాయి

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పిట్లం మండలం మంగల్ కిష్టాపూర్ గ్రామానికి చెందిన కొంతమంది బాన్సువాడ మండలం బుడిమి శివారులోని మంజీరా నది వద్ద ఎల్లమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకునేందుకు వచ్చారు. వీరిలో భానుప్రసాద్, అనిత (40), పావని (14), శివాని (13) నదిలో స్నానానికి దిగారు. ఈ క్రమంలో నదిలో నలుగురూ గల్లంతయ్యారు. స్థానికులు గాలింపు చేపట్టి భానుప్రసాద్‌ను రక్షించారు. మిగిలిన ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి.

# మెగా డీఎస్సీలో ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించలేదు: ఏపీ అధికారులు

మొదటిపేజీ తరువాయి




అమరావతి: మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించామని ఏపీ ప్రభుత్వ అధికారులు స్పష్టం చేశారు. డీఎస్సీ నియామకాలపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్, పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ మీడియాతో మాట్లాడుతూ వివరణ ఇచ్చారు. డీఎస్సీ ప్రక్రియలో నియమ, నిబంధలన్నీ పాటించినట్లు చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు వర్టికల్ రిజర్వేషన్ విధానాన్ని క్రమపద్ధతిలో అమలు చేశామని తెలిపారు. ఏ కేటగిరీకి ఆ కేటగిరీలోనే పోస్టులు ఇచ్చామని, మెరిట్‌లిస్ట్ ప్రకారమే నియామకాలు జరిగాయని చెప్పారు. వివిధ విభాగాల్లో పోస్టుల భర్తీకి స్థిరమైన రోస్టర్ పాయింట్ లేదన్నారు. వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్ విధానం వల్లే విమర్శలు వస్తున్నాయని చెప్పారు.

"జీవో 77పై అనేక విమర్శలు వచ్చాయి. డీఎస్సీపై ఇటీవల అన్ని వివరాలతో ప్రకటన కూడా ఇచ్చాం. డీఎస్సీలో ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించలేదు. వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్ల గురించి అందరూ తెలుసుకోవాలి. గతంలో నోటిఫికేషన్ ఇచ్చినప్పుడే ఏ పోస్టు ఎవరికో చెప్పేవారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత కొన్ని మార్పులు వచ్చాయి. ఎంపికైనవారు సరిగానే సెలక్ట్ అయ్యారా? లేదా? అనేదే చూడాలి. హారిజాంటల్ రిజర్వేషన్ పద్ధతిపై సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పింది. ఎవరికైనా అసంతృప్తి ఉంటే ఉద్యోగం ఎందుకు రాలేదో స్పష్టంగా తెలుసుకోవాలి. స్పోర్ట్స్, దివ్యాంగుల కోటాపై రోస్టర్ పాయింట్లు ఉంటాయి. స్పోర్ట్స్ కోటాలో గతంలో సెపరేట్ పాయింట్ ఉండేది.. ఇప్పుడు లేదు. ముందుగానే నోటిఫై చేసే పద్ధతి కూడా లేదు. ఎవరు ఏ కేటగిరీ నుంచి వచ్చారో అందులోనే పోస్టు భర్తీ చేస్తాం. కాల్ లెటర్ వచ్చినా సెలెక్ట్ కాకపోయేందుకు కారణాలు ఉంటాయి. వచ్చింది వెరిఫికేషన్ కాల్ లెటర్ మాత్రమే. ఎవరైనా రెండు, మూడు చోట్ల ఎంపికైనా ఒక్కచోటే తీసుకుంటారు. ఉద్యోగం ఇచ్చే విషయంలో ఒక్క తప్పు కూడా జరగలేదు" అని అధికారులు వివరించారు.

# పర్యావరణ పరిక్షణ అందరి బాధ్యాత

మొదటిపేజీ తరువాయి

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిశా నిర్దేశర మేరకు ప్రతి శుక్రవారం నో వెహికల్ డే పాటిస్తున్నామని ఆమె వెల్లడించారు. 'సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌తో పాటు మంత్రులందరం కాన్వాయ్ వెహికల్‌లను తగ్గించాం. అవకాశం ఉంటే పోలీసులంతా ఒకే వెహికల్లో వెళ్లే యోచన కూడా చేస్తాం. పర్యావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుంది. అందుకే ప్రజా ప్రతినిధులంతా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ సైకిళ్లు తొక్కుతున్నాం' అని ఆమె తెలిపారు. పెట్రోల్, డీజిల్, బంగారం లాంటివి కొనుగోలు తగ్గించడం వల్ల విదేశీ మారక నిల్వలు పెరుగుతాయి. డాలర్‌తో రూపాయి విలువ తగ్గుతుంది. ఈ విషయాలను ప్రజలందరూ గమనించి పెట్రోల్, డీజిల్ వాడకాలు తగ్గించాలి. సైకిల్ తొక్కాలి అందరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి' అని హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

మొదటిపేజీ తరువాయి

శ్రీకాకుళం జిల్లాలో ఈరోజు 15 వేల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. కాలుష్య నివారణ, ఇంధన పొదుపు చర్యల్లో భాగంగానే సీఎం చంద్రబాబు సైకిల్ తొక్కాలని పిలుపునిచ్చారని రామ్మోహన్ తెలిపారు. దీనికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందన్నారు. ఇటీవల 24 లక్షల మంది హైబ్రిడ్ విధానంలో పాల్గొని మహానాడు విజయవంతం చేయడం ఇంధన పొదుపు చర్యలకు ఒక అద్భుతమైన మోడల్ అని చెప్పుకొచ్చారు. ఎ÷-లాస్టిక్ రహిత ఆంధ్రాగా మారుద్దామన్నారు. ప్లాస్టిక్ మహమ్మారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలో 59 పాఠశాలలను నెట్ జీరో స్కూల్స్‌గా తీర్చిదిద్ది.. విద్యార్థుల్లో పర్యావరణ స్పృహ పెంపొందించామన్నారు. శ్రీకాకుళం పట్టణంలో రూ.కోటి వ్యయంతో ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ బోర్డును కేంద్రమంత్రి ఆవిష్కరించారు. ప్రకృతి పరిరక్షణకు ప్రజలందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సైకిల్ తొక్కడమనేది ఇంధన పొదుపు మాత్రమే కాదన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే సైకిల్ తొక్కాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# మేం అధికారంలో ఉన్నప్పుడు పేపర్ లీక్‌లు జరగలేదే?: కేజ్రీవాల్

మొదటిపేజీ తరువాయి

దేశంలో తరచూ తలెత్తుతున్న ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారాల పై ఆప్ అధినేత, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మరోసారి మండిపడ్డారు. ప్రశ్నాపత్రాల లీక్ వెనుక బిలియన్ల విలువ చేసే వ్యాపారాలు నడుస్తున్నాయని.. ఇందులో చాలా పెద్ద వ్యక్తుల హస్తం ఉందని ఆరోపించారు. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనే ప్రతి మూడేళ్లకు ఒకసారి పేపర్ లీక్‌లు ఎందుకు అవుతున్నాయని ప్రశ్నించారు. పంజాబ్‌లో ఆప్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లైనా ఒక్క లీక్ కూడా జరగలేదన్నారు. తమ పార్టీ దిల్లీలో అధికారంలో ఉన్న పదేళ్లపాటు అక్కడ కూడా ఎటువంటి లీక్‌లు చోటుచేసుకోలేదని తెలిపారు. భాజపా అధికారంలోకి రాగానే ఈ లీక్‌లు మొదలయ్యాయని ఆక్షేపించారు.

పరీక్షల్లో అవకతవకల నేపథ్యంలో గతంలో తెలంగాణలో బ్యాన్ చేసిన కోఎంప్ట్ ( గ్లోబరీనా) కంపెనీకే కేంద్రం సీబీఎస్ఈ 12వ తరగతి ఆన్-స్క్రీన్ మార్కింగ్ (ఓఎస్ఎం) విధానాన్ని కాంట్రాక్ట్ ఇచ్చిందని కేజ్రీవాల్ మండిపడ్డారు. ఆ కంపెనీ తెలంగాణలో సృష్టించిన సమస్యల వల్ల 20మందికి పైగా విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. అటువంటి కంపెనీకి ఇంత పెద్ద సీబీఎస్ఈ కాంట్రాక్ట్‌ను ఇవ్వడం వెనుక ఏదో కుట్ర ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఈ చర్య వల్ల దేశంలో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరిగినా ఆ కంపెనీపై ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని కేంద్రాన్ని ప్రశ్నించారు.

ఇటువంటి అక్రమాలకు వ్యతిరేకంగా నిరసన చేపట్టాలని దేశ యువతకు కేజ్రీవాల్ పిలుపునిచ్చారు. పేపర్ లీక్‌లను అరికట్టడానికి నిర్ణయాత్మక చర్యలు తీసుకునేలా విద్యార్థులు, పౌరులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురానంత వరకు ఈ సమస్య కొనసాగుతూనే ఉంటుందన్నారు. రేపటి తరం భవిష్యత్తు కోసం ప్రజలు పెద్ద ఎత్తున వీధుల్లోకి రావాలని విజ్ఞప్తి చేశారు. నీట్, సీబీఎస్ఈ పేపర్ వివాదాలకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# పాలమూరు-రంగారెడ్డి పనులతో కేసీఆర్ ఇంట్లో కనకవర్షం:

మొదటిపేజీ తరువాయి

మేం పనులు చేపడుతుంటే వాళ్లు రాజకీయ కార్యాచరణ చేపడుతున్నారు. సాగునీరు, తాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి క్షేత్రస్థాయి పర్యటన చేశా. పనులు పరిశీలించి భవిష్యత్‌లో ఎలాంటి చర్యలు చేపట్టాలనేదానిపై నిర్ణయం తీసుకుంటాం.

అవాస్తవాలతో ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నించారు

కష్టకాలంలో పాలమూరు నుంచి కేసీఆర్(ఖజ=)ను ఎంపీగా గెలిపిస్తే అభివృద్ధి చేస్తారని ఆశించాం. కృష్ణా జలాలు పూర్తిగా జిల్లాలో ప్రవహించినా ఎన్నడూ ఒడిసి పట్టుకోలేదు. కేసీఆర్ సీఎం అయ్యాక పాలమూరు ప్రాజెక్టులు పూర్తిచేస్తారనుకున్నాం. ప్రాజెక్టుల గురించి ప్రశ్నిస్తే అవాస్తవాలతో ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నించారు. పాలమూరు-రంగారెడ్డి పూర్తయితే 26 లక్షల ఎకరాలకు ఆయకట్టు వచ్చేది. రూ.27వేల కోట్లు ఖర్చు చేసి పంపులు, లిఫ్ట్ పనులు పూర్తిచేశారు. ఈ పనులతో కేసీఆర్ ఇంట్లో కనకవర్షం కురిసింది. కమీషన్ల పేరిట రూ.వేల కోట్లు కొల్లగొట్టి ఒక్క ఎకరాకూ నీళ్లివ్వలేదు. జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కూడా జరగలేదు. కానీ.. ప్రాజెక్టులు పూర్తయినట్లు కేసీఆర్ ఎలా భావించారు?

### నాపై కోపంతో ఆ ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ తొక్కిపెట్టారు

మేం అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టుల కోసం రూ.22వేల కోట్లు ఖర్చు చేశాం. వీటిలో రూ.8 వేల కోట్లు ఉమ్మడి పాలమూరు జిల్లాకు ఇచ్చాం. ఈ జిల్లాలో ప్రాజెక్టులు పూర్తి కావాలంటే 4వేల ఎకరాల భూసేకరణ చేయాలి. భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ చేయకుండా రిజర్వాయర్లలో నీళ్లు నింపగలమా?రెండేళ్లలో పనులు పూర్తిచేయాలని కంకణం కట్టుకుని ముందుకెళ్తున్నాం. గతంలో విపరీతంగా అప్పులు తేవడం వల్ల ఇప్పుడు ప్రాజెక్టులకు అప్పులు తెచ్చుకోలేని పరిస్థితి వచ్చింది. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ.55వేల కోట్ల అంచనా వేసి రూ.27వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. 50 శాతం నిధులూ ఖర్చు పెట్టకుండా 90 శాతం పనులెలా పూర్తవుతాయి? ఉన్నదంతా దోచుకుని మమ్మల్ని దోషులుగా నిలబెడదామనే భ్రమల్లో ఉన్నారు. నాపై కోపంతో మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ తొక్కిపెట్టారు.

### బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలకు పైసా విలువ లేదు

జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం. భూసేకరణకు రూపాయి ఎక్కువైనా ఇచ్చి సమస్యలు పరిష్కరిస్తాం. జిల్లాలో ప్రాజెక్టుల పూర్తికి సంపూర్ణంగా కట్టుబడి ఉన్నాను. తక్కువ భూసేకరణతో ఎక్కువ నీళ్లు నిల్వ చేసుకునే ప్రాజెక్టులను త్వరగా పూర్తిచేస్తాం. కర్ణాటకతో సమన్వయం చేసుకుని ప్రాజెక్టులు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటాం. బ్రిడ్జ్ కమ్ బ్యారేజీల కోసం అధ్యయనం చేస్తున్నాం. పనులకు అడ్డుపడకుండా ఉండాలని బీఆర్ఎస్ నేతలను కోరుతున్నా. ఆ పార్టీ నేతల వ్యాఖ్యలకు పైసా విలువ లేదు. కేసీఆర్ రద్దయిన వెయ్యి రూపాయల లాంటివారు. బీఆర్ఎస్ పార్టీకి, నేతలకు గతమే ఉంది.. భవిష్యత్తు లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ ప్రాజెక్టయినా మొదలుపెట్టి పూర్తి చేసిందా చెప్పాలి. ప్రాణహిత-చేవెళ్ల పేరు, ఊరు మార్చి దోపిడీ చేయడమే కేసీఆర్‌కు తెలుసు. ఆయన సొంతంగా మొదలుపెట్టిన ప్రాజెక్టు ఒక్కటీ రాష్ట్రంలో లేదు. కాళేశ్వరం కూలిన తర్వాత చుక్క నీళ్లు తీసుకోకుండా ఎక్కువ వరి ఉత్పత్తి చేశాం"అని రేవంత్ అన్నారు.

## ప్రయాణికుల కష్టాలను పట్టించుకోండి: కొదురుపాక, వెంకట్రావుపల్లిలో సీపీఎం నిరసన..

బోయినపల్లి మండలం/ ప్రజాదివాస్ జూన్ 05





బోయినపల్లి మండలంలోని కొదురుపాక మరియు వెంకట్రావుపల్లి గ్రామాల్లో ప్రయాణికులు, ముఖ్యంగా మహిళలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన బస్సు షెల్టర్లు, మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టాలని మండల సీపీఎం కన్వీనర్ గురిజాల శ్రీధర్ డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గెలిచి మూడేళ్లు కావస్తున్నా ఈ ప్రాంత అభివృద్ధిపై దృష్టి సారించకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొదురుపాక రౌండప్ బోర్డు సుందరీకరణ పనులను వెంటనే చేపట్టాలని, కొదురుపాక మరియు వెంకట్రావుపల్లి స్టేజీల వద్ద ఆధునిక బస్సు షెల్టర్లతో పాటు మహిళా ప్రయాణికుల కోసం ప్రత్యేకంగా టాయిలెట్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. కనీస వసతులు లేక మహిళలు గంటల తరబడి ఎండలో, వానలో నిలబడలేక నానా ఇబ్బందులు పడుతున్నారని, పాలకులు తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే మహిళలను సమీకరించి పెద్ద ఎత్తున రహదారిని స్తంభింపజేస్తామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ మరియు ఎమ్మెల్యే వెంటనే జోక్యం చేసుకుని స్థల సేకరణ జరిపి అభివృద్ధి పనులను ప్రారంభించాలని మండల సీపీఎం పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రామంచ అశోక్, మండల నాయకులు కుడుకల గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి సెలవుల ముగింపు.. భీమన్న ఆలయంలో భక్తుల రద్దీ!




వేములవాడ/ప్రజాదివాస్ జూన్ 05

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం భక్తుల రద్దీ పెరిగింది. వేసవి సెలవులు ముగింపు దశకు చేరుకోవడంతో విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. పాఠశాలలు, హాస్టళ్లు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో, పిల్లలు తిరిగి వెళ్లే ముందు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకోవడానికి కుటుంబ సమేతంగా తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఉదయం నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారికి తలనీలాలు సమర్పించారు. అనంతరం స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో నిర్వహించిన రుద్రాభిషేకం, అన్నపూజ, నిత్య చండీహోమం, నిత్య కల్యాణం, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం, లింగార్చన, ఆకుల పూజ తదితర విశేష పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. వేసవి తీవ్రతను, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉచిత దర్శనం, శీఘ్ర దర్శనం, అతి శీఘ్ర దర్శనం, కోడె మొక్కుల క్యూలైన్లలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, నీడ వంటి వసతులను కల్పించారు. ఆలయ అధికారులు, సిబ్బంది సమన్వయంతో వ్యవహరించడంతో భక్తులు ఎలాంటి అసౌకర్యం లేకుండా ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ఎస్.అశ్రిత్ కుమార్ సస్పెన్షన్...

సిద్దిపేట జిల్లా/ ప్రజాదివాస్ జూన్ 05

తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ప్రోటోకాల్ పాటించడంలో వైఫల్యం..
జాతీయ జెండా, గీతం విషయంలో నిర్లక్ష్యంపై మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ చర్యలు...మున్సిపల్ శాఖ డైరెక్టర్ డాక్టర్ టి.కె.శ్రీదేవి ఉత్తర్వులు జారీ...విధుల పట్ల నిర్లక్ష్యం, క్రమశిక్షణారాహిత్యంతోనే సస్పెన్షన్ వేటు...తక్షణమే అమల్లోకి వచ్చేలా సస్పెన్షన్ ఉత్తర్వులు...విచారణ పూర్తయ్యే వరకు అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్స్ దాటి వెళ్లకూడదని ఆదేశం.



PROCEEDINGS OF THE COMMISSIONER & DIRECTOR OF MUNICIPAL ADMINISTRATION: TELANGANA STATE :: HYDERABAD.

PRESENT: DR.T.K.SREEDEVI, I.A.S. COMMISSIONER AND DIRECTOR(FAC)

Roc.No.977005/2026/C2, Dt.04-06-2026.

| | |
|---|---|
| Sub: | TG - MA Department - Siddipet Municipality - Sri S. Ashrith Kumar, AMC, GHMC presently working as Municipal Commissioner, Siddipet - Gross negligence, dereliction of duty, insubordination and failure to comply with the instructions issued by the District Administration during Telangana Formation Day Celebrations held on 02.06.2026 - Failure to discharge legitimate duties - Suspension from service - Orders - Issued. |
| Read: | Letter No.H4/1760/2026, dated 03.06.2026 of the Collector & District Magistrate, Siddipet District |

****

ORDER:

Whereas, in the reference read above, the Collector & District Magistrate, Siddipet District has reported that the detailed instructions were issued regarding the conduct of Telangana Formation Day Celebrations on 02.06.2026, including arrangements for National Flag unfurling, protocol, National Anthem, Telangana State Song and other ceremonial requirements and reported that Sri S. Ashrith Kumar, AMC presently working as Municipal Commissioner, Siddipet has failed to make necessary arrangements for the Telangana Formation Day celebrations conducted at Siddipet on 02.06.2026 and failed to ensure compliance with the instructions issued by the District Administration.

2. Whereas, it is further reported that the officer failed to ensure the presence of municipal staff at the venue, failed to make arrangements for the National Anthem and Telangana State Song, failed to comply with written instructions issued by the District Administration and exhibited gross negligence, dereliction of duty and insubordination, resulting in serious administrative lapses and embarrassment to the District Administration.

3. Whereas, the District Collector, Siddipet has reported that the conduct and functioning of the officer have been unsatisfactory and that disciplinary action is warranted against him.

4. Therefore, after careful examination of the facts and circumstances of the case, and having regard to the gravity of the allegations concerning obvious disrespect to the unfurling of the National Flag, the undersigned is constrained to place Sri S. Ashrith Kumar, AMC, GHMC presently working Municipal Commissioner, Siddipet Municipality under suspension with immediate effect, pending disciplinary proceedings and enquiry into the matter.

5. Now, therefore, in exercise of the powers conferred under Rule 8 of the Telangana Civil Services (Classification, Control and Appeal) Rules, 1991, Sri S.Ashrith Kumar, AMC, GHMC presently working as Municipal Commissioner, Siddipet Municipality is hereby placed under suspension with immediate effect until further orders, pending disciplinary proceedings and enquiry into the matter.

6. During the period of suspension, he shall be paid subsistence allowance as

# భక్తులు, ప్రజల భద్రతే ముఖ్యం.. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాలతో రంగంలోకి అధికారుల బృందం..

- వేములవాడలోని నంది కమాన్ చౌరస్తా వద్ద ఉమ్మడి తనిఖీలు..
- పట్టణంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు..
- రోడ్లపై ఆక్రమణలు తొలగించాలని వ్యాపారులకు చైర్మన్ సూచన..
- ట్రాఫిక్ సమస్యల శాశ్వత పరిష్కారానికి మున్సిపల్, పోలీస్, ఆర్ అండ్ బి శాఖల ఉమ్మడి వ్యూహం..

వేములవాడ /ప్రజాదివాస్ జూన్ 05

ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ పట్టణ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు, ట్రాఫిక్ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు స్పష్టం చేశారు. స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు శుక్రవారం మున్సిపల్ పరిధిలోని అత్యంత వాహనాల రద్దీగా ఉండే నంది కమాన్ చౌరస్తా ప్రాంతాన్ని మున్సిపల్, పోలీస్, ఆర్ అండ్ బి రహదారులు, భవనాల శాఖల అధికారులతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా చౌరస్తా పరిసరాల్లో ప్రమాదాల నివారణకు, వాహనాల సులభతర రాకపోకలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా నంది కమాన్ చౌరస్తా పరిసర ప్రాంతాల్లో రోడ్లపై ఆక్రమణలను చైర్మన్ పుల్కం రాజు గమనించారు. రహదారుల పక్కన ఏర్పాటు చేసిన పండ్ల దుకాణాలు, తోపుడు బండ్లు, ఇతర వ్యాపార సముదాయాల వల్ల వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అలాగే కాలినడకన వెళ్లే భక్తులు, స్థానిక ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారని అధికారుల దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో రహదారులను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న నిర్వాహకులతో మాట్లాడి, భద్రతా కారణాల దృష్ట్యా తక్షణమే ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, సురక్షిత ప్రయాణానికి సహకరించాలని వ్యాపారులకు సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ క్షేత్రానికి ప్రతిరోజూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు, వాహనాలు వస్తుంటాయని వివరించారు. ఇక్కడికి వచ్చే భక్తుల, స్థానిక ప్రజల భద్రతకు తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించడానికి, ప్రమాద రహిత జోన్లుగా మార్చడానికి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారి ప్రత్యేక ఆదేశాల మేరకు మున్సిపల్, పోలీస్, ఆర్ అండ్ బి అధికారులు ఉమ్మడిగా ఈ క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టామని పేర్కొన్నారు. నంది కమాన్ చౌరస్తా వద్ద భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా శాస్త్రీయ పద్ధతిలో స్పీడ్ బ్రేకర్లు, వాహనదారులను అప్రమత్తం చేసే సైన్ బోర్డుల ఏర్పాటుతో పాటు ట్రాఫిక్ జాంలు కాకుండా ముందస్తు చర్యలు చేపడతామని చైర్మన్ వెల్లడించారు. పట్టణ సుందరీకరణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో స్థానిక వ్యాపారస్థులు కూడా మున్సిపాలిటీకి పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. రోడ్లపైకి తోపుడు బండ్లు, పండ్ల



దుకాణాలు నెట్టడం వల్ల రోడ్డు ఇరుకుగా మారి ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతుందని, కాబట్టి ఎవరూ నిబంధనలను ఉల్లంఘించకుండా కేటాయించిన పరిధిలోనే వ్యాపారాలు చేసుకోవాలన్నారు. మున్సిపల్ సిబ్బంది, ట్రాఫిక్ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో నిఘా ఉంచి ట్రాఫిక్ క్లియరెన్స్ క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ ఉమ్మడి తనిఖీ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్ కాశ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, మారుపాక సర్పంచ్ దొబ్బల మల్లేశం, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులతో పాటు పోలీస్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు. పట్టణ పరిధిలో ప్రమాదాల తీవ్రత ఎక్కువగా ఉన్న బ్లాక్ స్పాట్లను (ప్రమాద ప్రాంతాలను) గుర్తించి, అక్కడ శాశ్వత నివారణ చర్యలు చేపట్టేందుకు మున్సిపల్, పోలీస్, ఆర్ అండ్ బి శాఖల సమన్వయంతో ఒక ఉమ్మడి కార్యాచరణను సిద్ధం చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. వేములవాడను సుందరంగా, సురక్షితమైన ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అన్ని శాఖలు కలిసికట్టుగా పనిచేస్తామని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు.

# మిర్యాలగూడలో ఘోర విషాదం.. గ్యాస్ సిలిండర్ పేలి నిద్రలోనే ముగ్గురు సజీవదహనం

మిర్యాలగూడ మండలం/ప్రజాదివాస్ జూన్ 05

నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో ఓ మహిళతో పాటు ఆమె మనవడు, మనవరాలు సజీవ దహనమయ్యారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడ పట్టణంలోని కలాల్‌వాడ ప్రాంతంలో నివాసం ఉంటున్న వనం చంద్రకళ (45) తన ఇద్దరు మనవళ్లు లక్ష్మణ్ (16), ప్రణతి (14)లతో కలిసి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. గురువారం అర్ధరాత్రి తర్వాత ఇంట్లో విద్యుదాఘాతం సంభవించి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు వేగంగా వ్యాపించడంతో ఇంట్లో ఉన్న ముగ్గురూ బయటకు వచ్చే అవకాశం లేక చిక్కుకుపోయారు. మంటలను గమనించిన



స్థానికులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. అయితే మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్ భారీ శబ్దంతో పేలిపోయింది. దీంతో మంటలు మరింత ఉధృతమై ఇంటి మొత్తాన్ని ఆవరించాయి. ఈ ఘటనలో చంద్రకళ, లక్ష్మణ్, ప్రణతి అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. పూర్తిగా కాలిపోయిన మృతదేహాలను వెలికి తీసి స్థానిక ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. డీఎస్పీ రాజశేఖర్‌రాజు, సీఐ నాగభూషణరావు తదితర అధికారులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. అగ్నిప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

### కొన్నేళ్లుగా వెంటాడుతున్న విషాదాలు..

కాగా ఈ కుటుంబాన్ని గత కొన్నేళ్లుగా వరుస విషాదాలు వెంటాడుతున్నాయి. చంద్రకళ భర్త సైదులు నెల రోజుల క్రితమే అనారోగ్యంతో మృతి చెందాడు. పెద్ద కుమార్తె ధనమ్మ భర్త కూడా పదేళ్ల క్రితం మరణించడంతో ఆమె ఇద్దరు పిల్లలతో తల్లిదండ్రుల వద్దే నివసిస్తోంది. జీవనోపాధి కోసం మూడు రోజుల క్రితం పుణెకు వెళ్లిన ధనమ్మకు ఈ విషాద వార్త తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది.

# 14 మంది డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్ల బదిలీ.. వెంటనే విధుల్లో చేరాలని ప్రభుత్వం ఆదేశం

హైదరాబాద్ /ప్రజాదివాస్ జూన్ 05




: రాష్ట్ర రెవెన్యూ శాఖలో ప్రభుత్వం కీలక మార్పులు చేపట్టింది. పరిపాలనా కారణాలతో14 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు (ఎస్‌డీసీ), డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. బదిలీల్లో భాగంగా యాదాద్రి భువనగిరి ఎస్‌డీసీగా పనిచేస్తున్న బి. జయశ్రీని రాజన్న సిరిసిల్ల జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో)గా నియమించారు. ఇబ్రహీంపట్నం ఆర్డీవో కె. అనంత రెడ్డిని రంగారెడ్డి జిల్లా డీఆర్వోగా బదిలీ చేశారు.ప్రమోషన్ పొందిన ఎం. దేవదాస్‌ను నిర్మల్ ఆర్డీవోగా, డి. శ్రీధర్ బాబును సిరిసిల్ల ఆర్డీవోగా నియమించారు.మహబూబాబాద్ ఆర్డీవో కాసుల కృష్ణవేణిని ములుగు ఆర్డీవోగా, ఎస్‌డీసీ ఎం. రాజేశ్వరిని మహబూబాబాద్ ఆర్డీవోగా బదిలీ చేశారు.రంగారెడ్డి ఎస్‌డీసీ వై. శ్రీనివాస్ రెడ్డిని ఇబ్రహీంపట్నం ఆర్డీవోగా, పదోన్నతి పొందిన కె.సి. ప్రమీలను యాదాద్రి భువనగిరి ఎస్‌డీసీగా నియమించారు. వెయిటింగ్‌లో ఉన్న కె. నారాయణను హైదరాబాద్ డీఆర్వోగా, లా ఆఫీసర్ డి. శ్రీధర్‌ను రాజేంద్రనగర్ ఆర్డీవోగా బదిలీ చేశారు.రాజేంద్రనగర్ ఆర్డీవోగా ఉన్న కొప్పుల వెంకట్ రెడ్డికి పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)గా పదోన్నతి కల్పించారు.హన్మకొండకు చెందిన తహసీల్దార్ జి. సదానందంను ఖమ్మం ఐపీటీ అండ్ రైల్వే ఎస్‌డీసీగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ బదిలీల్లో ఇటీవల సస్పెన్షన్‌కు గురై, ప్రస్తుతం తిరిగి విధుల్లోకి చేరిన (రీఇన్‌స్టాట్‌మెంట్ పొందిన) ఎం. షర్మిలను కరీంనగర్ ఆర్డీవోగా నియమించడం రెవెన్యూ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# మంచిర్యాల చౌరస్తాలో ఘనంగా డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు

**– ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆకుల నరసన్న, కాంగ్రెస్ నాయకులు..**

ప్రజాదివాస్

కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు శు క్రవారం మంచిర్యాల చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆదేశాల మేరకు మాజీ కార్పొరేటర్ ఆర్ష మల్లేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆకుల నరసన్న మాట్లాడుతూ మేడిపల్లి సత్యం రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు



అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయన సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామని తెలిపారు. మాజీ కార్పొరేటర్ కాంగ్రెస్ నాయకుడు ఆర్ష మల్లేశం మాట్లాడుతూ మేడిపల్లి సత్యం అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే నాయకుడని పేర్కొన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భాస్కర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు పడాల అజయ్, దుగ్గ మహేందర్, మూల కృష్ణారెడ్డి, వెలిచాల రాజేందర్ రావు యువసేన జిల్లా అధ్యక్షుడు కాసారపు కిరణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, మైనార్టీ సోదరులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, కాంగ్రెస్ నాయకులు మేడిపల్లి సత్యంను మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పూల బొకే అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అర్ష మల్లేశం వేల్పుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ.''అమ్మ పేరుతో ఒక మొక్క''ను నాటే గొప్ప మహత్తర శ్రీకారం చుట్టారు.

**– ప్రధాని మోదీ దూరదృష్టి వల్లే దేశం ఆర్థికంగా స్థిరంగా ముందడుగు**
**– ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అస్థిరత, ఆర్థిక సంక్షోభాల నేపథ్యంలో దేశ ప్రజల రక్షణే ధ్యేయంగా మోదీ ప్రభుత్వం.**
**– కాంగ్రెస్ నేతలు ఇంకా ప్రాంతీయ విద్వేషాలు , రెచ్చగొట్టే వ్యాఖ్యలు సరికాదు. అలాంటి చర్యలతో తెలంగాణ భవిష్యత్తుకు తీవ్ర నష్టం**
**– బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర**

ప్రజాదివాస్

పర్యావరణాన్ని రక్షించడానికి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని , పర్యావరణ పరిరక్షణ కోసం ప్రధాని మోదీ “మాకే నామ్ పర్ ఏక్ పేడ్ “(అమ్మ పేరుతో ఒక చెట్టు,) అనే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం , అమ్మ గౌరవార్థం , జ్ఞాపకార్థం ఒక చెట్టును పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఆలోచనను ప్రజల్లో మోది రేకెత్తించారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. ప్రధాని మోదీ 12 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా , ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని , ప్రధాని మోదీ పిలుపుమేరకు మాకే నామ్ పర్ ఏక్ పేడ్ (అమ్మ పేరుతో ఒక మొక్క ) నాటే కార్యక్రమం శుక్రవారం రోజున అలుగునూర్ పరిధిలోగల 133,134 పోలింగ్ బూత్ లో చేపట్టారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో బిజెపి శ్రేణులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పర్యావరణ పరిరక్షణ కోసం అనేక చర్యలు చేపట్టిందని , ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా దేశవ్యాప్తంగా అమ్మ పేరుతో ఒక మొక్కను నాటే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రధాని పిలుపు మేరకు దేశవ్యాప్తంగా అమ్మ పేరుతో ఓ మొక్కను నాటే కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. ముఖ్యంగా ప్రపంచంలోని అనేక దేశాలు విపరీతమైన సమస్యలతో కోట్టుమిట్టాడుతున్నాయనితెలిపారు. ప్రధానంగా ప్రపంచంలోని పలు దేశాలు యుద్ధాలు, ఆర్థిక మాంద్యం, ద్రవ్యోల్బణంతో కొట్టుమిట్టాడుతుంటే, మోదీ ప్రభుత్వ దూరదృష్టి వల్లే భారతదేశం ఆర్థికంగా స్థిరంగా ముందడుగు వేస్తోందని పేర్కొన్నారు. ప్రధానంగా అంతర్జాతీయంగా చమురు ధరలు పెరిగినప్పటికీ, దేశీయంగా సామాన్యులపై భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఆహార సంక్షోభం తలెత్తే అవకాశాలు ఉన్నా, దేశంలో ఉన్న 80 కోట్లకు పైగా ప్రజలకు ఉచిత రేషన్ అందిస్తూ 'ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన' ద్వారా మోదీ ప్రభుత్వం అండగా నిలిచిందని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు సరిహద్దుల్లో ఉద్రిక్తతలు ఉన్నా, అంతర్జాతీయ వేదికలపై మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యూహాత్మక విదేశాంగ విధానం వల్ల దేశ సార్వభౌమాధికారానికి ఎటువంటి ఢోకా లేకుండా పోయిందని కొనియాడారు. అంతర్జాతీయ కంపెనీలు భారత్ వైపు చూసేలా 'మేక్ ఇన్ ఇండియా' పరిధిని పెంచుతూ, భవిష్యత్తులో రాబోయే ఆర్థిక సవాళ్లను తట్టుకునేలా దేశీయ పరిశ్రమలను కేంద్రం బలోపేతం చేస్తోందని ఆయన వివరించారు. ప్రపంచంలో ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు వీలుగా దేశాన్ని మోదీ ప్రభుత్వం అన్ని రకాలుగా సిద్ధం చేసిందని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని బొంతల కళ్యాణ్ చంద్ర స్పష్టం చేశారు. అలాగే దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు సామాన్యుల ఆర్థిక భద్రత కోసం ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపును ప్రతి ఒక్కరూ పాటించాలని ఆయన కోరారు. ముఖ్యంగా బంగారంపై మితిమీరిన పెట్టుబడులు పెట్టడం కంటే దేశీయ పొదుపు పథకాల్లో పెట్టుబడి



పెట్టడం ద్వారా అటు కుటుంబానికి, ఇటు దేశానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు.ఆర్థిక భద్రతకు పొదుపే మార్గం అని, కేవలం బంగారం రూపంలోనే కాకుండా బ్యాంకులు, ప్రభుత్వ పొదుపు పథకాల ద్వారా డబ్బును దాచుకోవడం వల్ల ఆపత్కాలంలో త్వరగా ఉపయోగపడుతుందని తెలిపారు. భారతీయులు ఎక్కువగా బంగారం కొనుగోలు చేయడం వల్ల విదేశాల నుండి దిగుమతులు పెరిగి దేశ కరెన్సీపై భారం పడుతుందని, అదే సొమ్మును పొదుపు రూపంలో పెడితే దేశాభివృద్ధికి ఉపయోగపడుతుందని వివరించారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం దేశ ప్రజల రక్షణ ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేస్తుంటే, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా తెలంగాణ విభజన రాజకీయాలు చేస్తుందని ఆయన ఘాటుగా విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు గడిచిన ఇంకా ప్రాంతీయ విద్వేషాలు , రెచ్చగొట్టే వ్యాఖ్యలు చే...స్తూ రాజకీయాలు చేస్తుందని , ఇది తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు మంచిది కాదన్నారు. జనసేన అధినేత , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం , మంత్రులు , కాంగ్రెస్ నేతలు వ్యవహరించిన తీరు సరికాదన్నారు. ప్రభుత్వం విధించిన ఆంక్షలు , నిర్బంధాలతో తెలంగాణలో స్వేచ్ఛాయుత వాతావరణం లేదనే భావన ఏర్పడుతుందని ఏర్పడుతుందని , దీనివల్ల తెలంగాణ భవిష్యత్తుకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో అంతర్భాగమేననే విషయాన్ని మరిచి కాంగ్రెస్ నేతలు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

# బాణాల గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

**– గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో కొత్త పైప్ లైన్ ఏర్పాటు**

ప్రజాదివాస్



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం వానాల గ్రామంలో నీటి సమస్య ఉండకూడదని ఉద్దేశంతో గ్రామ సర్పంచ్ మూడవత్ దేశ్యా నాయక్ ఆధ్వర్యంలో గ్రామ సమీపంలోని గోళం భావి దగ్గర నుండి గ్రామంలోకి కొత్త పైప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగింది. వాటికి సంబంధించిన పనులను గ్రామ సర్పంచ్ గ్రామస్తుల ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి గ్రామంలో ఉన్న నీటి సమస్యకు పాట వేయాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుందామని తెలిపారు. ఇకపై గ్రామంలో నీటి సమస్య లేకుండా తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులు అదేవిధంగా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అలర్ట్.. నగరంలో రెండు ఎబోలా కేసులు.. ఈ లక్షణాలు ఉంటే అస్సలు నిర్లక్ష్యం చేయొద్దు!

హైదరాబాద్ /ప్రజాదివాస్ జూన్ 05




హైదరాబాద్‌లో ఎబోలా అనుమానిత కేసులు కలకలం రేపాయి. ఎబోలా లక్షణాలు ఉన్నట్లు గుర్తించిన ఇద్దరు వ్యక్తులను రాత్రి సమయంలో అపోలో ఆస్పత్రి నుంచి గాంధీ ఆస్పత్రికి తరలించారు. వైద్యుల పర్యవేక్షణలో ఎమర్జెన్సీ విభాగంలో వారికి చికిత్స అందిస్తున్నారు. రోగుల ఆరోగ్య పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్న వైద్య బృందం అవసరమైన పరీక్షలు నిర్వహిస్తోంది. రోగుల ప్రయాణ వివరాలు, వైద్య చరిత్ర, సంప్రదించిన వ్యక్తుల వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. పరిస్థితిని ఆరోగ్య శాఖ అధికారులు పర్యవేక్షిస్తూ అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నారు.ఇక, ఇప్పటికే.. డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో (డీఆర్ కాంగోలో) ఎబోలా మహమ్మారి వ్యాప్తిని అంతర్జాతీయంగా ఆందోళన కలిగించే ప్రజారోగ్య అత్యవసర స్థితిగా (పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీగా) ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ప్రకటించింది. ఈ మహమ్మారి వ్యాప్తిని ఎదుర్కోవడం చాలా కష్టం. ఎందుకంటే, ఇది అత్యంత అరుదైన వైరస్ రకానికి చెందినది. దీనికి ఎలాంటి టీకా లేదు. డీఆర్ కాంగోలో అంతర్గత సంఘర్షణలు నెలకొన్న ప్రాంతంలో ఈ కేసులు నమోదవుతున్నాయని అధికారులు చెబుతున్నారు. ఈ మహమ్మారి వ్యాప్తి ఊహించినదానికంటే వేగంగా ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ స్పష్టం చేస్తోంది.ఎబోలా లక్షణాలు రెండు రకాలుగా ఉంటాయి:

1. ప్రారంభ లక్షణాలు వ్యాధి సోకిన మొదట్లో ఇవి సాధారణ జ్వరం లేదా ఫ్లూ లాగే అనిపిస్తాయి.తీవ్రమైన జ్వరం అపరిమితమైన అలసట, నీరసం కండరాలు, కీళ్ల నొప్పులు తీవ్రమైన తలనొప్పి గొంతు నొప్పి లేదా మంట 2. తదుపరి తీవ్రమైన లక్షణాలు వ్యాధి ముదురుతున్న కొద్దీ శరీరంలోని అంతర్గత అవయవాలపై ప్రభావం పడుతుంది:వాంతులు, విరేచనాలు (డయేరియా) మొదలవుతాయి. కడుపు నొప్పి చర్మంపై దద్దుర్లు కాలేయం, మూత్రపిండాల పనితీరు మందగించడం రక్తస్రావం : వ్యాధి బాగా ముదిరినప్పుడు కొంతమందిలో అంతర్గతంగా బాహ్యంగా రక్తస్రావం జరగవచ్చు. ఉదాహరణకు చిగుళ్ల నుంచి రక్తం కారడం, వాంతులు లేదా మలవిసర్జనలో రక్తం పడటం వంటివి జరుగుతాయి.

# శాత్రాజుపల్లి చెరువులో అక్రమ మట్టి తవ్వకాలు

**– కలెక్టర్, మైనింగ్ అధికారికి గ్రామస్థుల ఫిర్యాదు..**



వేములవాడ/ ప్రజాదివాస్ జూన్ 05

వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి గ్రామ చెరువులో అనుమతికి మించి మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ గ్రామస్థులు, రైతులు జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా మైనింగ్ అధికారికి శుక్రవారం ఫిర్యాదు చేసి వెంటనే మట్టి తరలింపును నిలిపివేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ శాత్రాజుపల్లి గ్రామ చెరువు నుంచి 1000 క్యూబిక్ మీటర్ల మట్టిని మాత్రమే తరలించేందుకు జగిత్యాలకు చెందిన కాంట్రాక్టర్లు కావటి గంగధర్, బొడ్డుపెల్లి జగన్రాజుకు అనుమతి మంజూరైందని, అయితే గత ఐదు రోజులుగా మూడు పోక్లెయిన్లు, సుమారు 50 టిప్పర్ల సహాయంతో అనుమతికి మించి పెద్ద ఎత్తున మట్టిని తరలిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే దాదాపు 10 వేల క్యూబిక్ మీటర్లకు పైగా మట్టిని చెరువు నుంచి తరలించారని, ఇంకా మట్టి తవ్వకాలు కొనసాగుతున్నాయని గ్రామస్థులు పేర్కొన్నారు. దీంతో చెరువులోని నల్లమట్టి పూర్తిగా తొలగిపోయే ప్రమాదం ఉందని, భవిష్యత్తులో గ్రామ ప్రజలు, రైతులకు అవసరమైన మట్టి అందుబాటులో లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అనుమతులను ఉల్లంఘించి మట్టి తరలింపునకు పాల్పడుతున్న కాంట్రాక్టర్లపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అలాగే చెరువులో జరుగుతున్న మట్టి తవ్వకాలను వెంటనే నిలిపివేసి గ్రామ ప్రజల, రైతుల ప్రయోజనాలను కాపాడాలని జిల్లా కలెక్టర్, మైనింగ్ అధికారిని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, వేములవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గుడిసె సదానందం, మాజీ ఉపసర్పంచ్ లు రేగుల రాజేశం, నల్ల సతీష్ రెడ్డి, మ్యాకల శ్రీనివాస్, గుడిసె అనిల్, శివ శ్రీనివాస్, మ్యాకల కరుణాకర్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే సహించేది లేదు

**- ప్రభుత్వ భూములను రక్షించండి అధికారులకు ఆదేశించిన ఆర్డీఓ**
**- రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలి**
**- పరకాల ఆర్డిఓ డివిఎస్ వెంకన్న**

ప్రజాదివాస్

ప్రభుత్వ భూములను ఎవరైనా కబ్జా చేస్తే సహించేది లేదని పరకాల ఆర్డిఓ డివిఎస్ వెంకన్న హెచ్చరించారు. శుక్రవారం ఆత్మకూర్ తాసిల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించిన అనంతరం రెవిన్యూ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ భూములు, చెరువు శిఖం భూములు, గుట్టలను, పంచరాయి భూములను ఎవరైనా కబ్జాలు చేస్తే వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని ఆర్డీవో ఆదేశించారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తుంటే కూడా చూస్తూ ఊరుకున్న ఉద్యోగులపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు అందుబాటులో అధికారులు ఉండి వారి భూముల సవరణను, సాదా బై నామకాని భూములను రెవెన్యూ అధికారులు స్వయంగా పరిశీలించి చుట్టుపక్కల రైతులను తో మాట్లాడి సర్వే రిపోర్టు రాసిన తర్వాతనే పట్టాలు చేయాలని ఆర్డీవో సూచించారు. రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రభుత్వ ఆదేశాలనుసారం పట్టేదారు పాసుపుస్తకాలము జారీ చేయాలని అధికారులకు సూచించారు. ఆత్మకూరు మండలంలో పలు గ్రామాలలో ప్రభుత్వ భూములు, చెరువులు గుట్టలు కబ్జాలకు గురైనట్లు సమాచారం వచ్చిందన్నారు. వెంటనే సర్వేలు నిర్వహించి ప్రభుత్వ భూముల రక్షించవలసిన బాధ్యత రెవెన్యూ అధికారులపై



ఉందని ఆర్డిఓ డివిఎస్ వెంకన్న సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే వారిపై శాఖపరమైన చర్యలు ఉంటాయని విద్యార్థులకు సకాలం సర్టిఫికెట్లు అందజేసి వారికి సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో తాసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఆర్ఐలు హారిక, పరుకొద్దీన్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# శనిగరం విజయమ్మ ద్వాదశ దినకర్మ నివాళులు అర్పించిన ప్రొద్దుటూరు వినయ్ రెడ్డి

ప్రజాదివాస్



ఈ రోజు హైదరాబాద్ లోని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు శనిగరం సంతోష్ రెడ్డి సతీమణి కీర్తిశేషులు శనిగరం విజయమ్మ ద్వాదశ దిన కర్మ కార్యక్రమానికి హాజరై నివాళులు అర్పించిన ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వినయ్ కుమార్ రెడ్డి మరియు ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ హంధన్, మాజీ నిజామాబాద్ జిల్లా జెడ్ పి చైర్మన్ గంట సదానందం, మాజీ జెడ్ పి టి సి దేవా మల్లయ్య, మామిడిపల్లి మాజీ సర్పంచ్ మారుతి రెడ్డి మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ ఓటర్ల జాబితాలతో ప్రమాదకర రాజకీయాలు చేస్తోంది

**- వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా.కడియం కావ్య**

ప్రజాదివాస్

దేశంలో ప్రజాస్వామ్యానికి మూలస్తంభమైన ఓటు హక్కును బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా బీజేపీ ఓటర్ల జాబితాలను రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగిస్తూ ప్రమాదకర రాజకీయాలకు పాల్పడుతోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తీవ్ర స్థాయిలో విమర్శించారు.భూపాలపల్లి ఎల్.వి. కన్వెన్షన్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి బూత్ లెవల్ ఏజెంట్ల అవగాహన సదస్సుకు శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, బూత్ స్థాయి నాయకులకు (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) ప్రక్రియపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, "ఎన్నికల సమయంలో మాత్రమే కాదు ఓటర్ల జాబితాల సవరణ జరిగే ప్రతి దశలోనూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఇప్పటి వరకు ఓట్లు వేసాం కదా అని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, రేపు మన ఓటే జాబితాలో లేకుండా చేసే ప్రమాదం ఉంది" అని హెచ్చరించారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల పేరుతో జరిగిన అవకతవకల కారణంగా ముఖ్యమంత్రులుగా పనిచేసిన నాయకులే తమ సొంత నియోజకవర్గాల్లో ఓడిపోయిన పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాల్లో పేర్లు తొలగించడం, అనుమానాస్పదంగా కొత్త పేర్లు చేర్చడం, ఓటర్లను గందరగోళానికి గురిచేయడం వంటి చర్యలు ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారాయని అన్నారు.బీజేపీ ఎన్నికల్లో ప్రజల మద్దతుతో గెలవలేకపోతే ఓటర్ల జాబితాల ద్వారానే రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోంది. అందుకే ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, ప్రతి బి ల్ ఏ , ప్రతి బూత్ అధ్యక్షుడు ఓటు హక్కు పరిరక్షణ కోసం యోధుడిలా పనిచేయాలి" అని పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ఓటు చోరీ, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత లేకపోవడంపై చేస్తున్న పోరాటం కేవలం కాంగ్రెస్ పార్టీ కోసమే కాదని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమేనని అన్నారు. ప్రజల ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.వచ్చే మూడు నెలలు బి ల్ ఏలు,బి ల్ ఓ లు కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్ల జాబితాలను పరిశీలించాలని, కొత్త ఓటర్ల నమోదు, మారిన చిరునామాల సవరణ, తొలగించబడిన పేర్ల గుర్తింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతి





అర్హుడికి ఓటు హక్కు అందేలా చూడటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని చెప్పారు.ఓటర్ల జాబితానే ఎన్నికల్లో విజయానికి తొలి అడుగు. బూత్ బలంగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుంది. బీజేపీ కుట్రలను క్షేత్రస్థాయిలోనే తిప్పికొట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి" అని ఎంపీ డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు.అనంతరం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య రూపొందించిన 'బూత్ లెవల్ ఏజెంట్స్ సంక్షిప్త సమాచారం హ్యాండ్‌బుక్' ను ఆవిష్కరించి బి ల్ ఏ లు, డివిజన్ ఇన్‌చార్జ్‌లకు అందజేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ కోఆర్డినేటర్ సిరాజ్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అరుణాచలేశ్వరుని దర్శించుకుని గిరి ప్రదక్షిణ చేసిన, డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

ప్రజాదివాస్



తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచలంలో అరుణాచలేశ్వరుడిని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తో పాటు బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట పట్టణ కార్యదర్శి నూనె రంజిత్ కుమార్ లు దర్శించుకున్న అనంతరం గిరి ప్రదక్షిణ చేయడం జరిగిందని శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన శివాలయం తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచలంలో అరుణాచలేశ్వరుని దర్శించుకోవడం జరిగిందని అనంతరం బీసీ లకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు దక్కాలని అరుణాచలంలో ప్రత్యేకమైన 14 కిలోమీటర్ల గిరి ప్రదక్షిణ కూడా చేయడం జరిగిందని డ్యాగల శ్రీనివాస్ అన్నారు. బీసీ ల బలోపేతానికి అనునిత్యం కృషి చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్నకు బీసీ కులాలకు చెందిన వారు కులాలకు అతీతంగా అందరూ కలిసి కట్టుగా ముందుకు వచ్చి బీసీ రిజర్వేషన్ల హక్కుల కోసం పోరాడలని డ్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

# హైటీకోస్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

**విద్యార్థులకు అవగాహన, చిత్రలేఖన పోటీలు**



ప్రజాదివాస్

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ టైగర్ కన్జర్వేషన్ సొసైటీ (హైటీకోస్) మరియు అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ అటవీ శాఖ ఆధ్వర్యంలో మన్ననూర్‌లోని పర్యావరణ విద్యా కేంద్రంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం మరియు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లమల ల్యాండ్‌స్కేప్ కోఆర్డినేటర్ బాపురెడ్డి విద్యార్థులకు ప్రకృతి వనరుల ప్రాముఖ్యత, వాటి సుస్థిర వినియోగం, అడవుల పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ, జీవవైవిధ్య పరిరక్షణ మరియు పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి బాధ్యత గురించి వివరించారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాలంటే చిన్నప్పటి నుంచే ప్రకృతి పట్ల ప్రేమ, బాధ్యత పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు ఉత్సాహంగా చిత్రలేఖన పోటీల్లో పాల్గొని పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన తమ ఆలోచనలను చిత్రాల రూపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మన్ననూర్ రేంజ్ అధికారి సవిత, శ్వేత, అటవీ శాఖ సిబ్బంది, హైదరాబాద్ టైగర్ కన్జర్వేషన్ సొసైటీ ప్రతినిధులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రకృతిని కాపాడితేనే రేపటి భవిష్యత్తు సురక్షితం సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి





**- పర్యావరణ పరిరక్షణే ధ్యేయం**
**- ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా గ్రామ సభ**

ప్రజాదివాస్

ములకలపల్లి మండలం మూకమామిడి గ్రామపంచాయతీ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ.మన జీవనానికి పర్యావరణమే ఆధారం.ఈ రోజు మనమంతా ప్రకృతిని కాపాడేందుకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేద్దాం.స్వచ్ఛమైన భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరం కలిసి పనిచేయాలి అని పిలుపునిచ్చారు.మన జీవనానికి పరిశుభ్రమైన గాలి స్వచ్ఛమైన నీరు పచ్చని చెట్లు ఎంతో అవసరం కానీ కాలుష్యం,ప్లాస్టిక్ వ్యర్థాలు అడవుల నరికివేత వల్ల పర్యావరణాన్ని కాలుష్యం చేస్తున్నాము.గ్రామ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత,ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి,ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ప్రజలకు సూచించారు.అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా పంచాయతీ ఆవరణంలో సర్పంచ్ మరియు పంచాయతీ సెక్రెటరీ ఇస్లావత్ సునేష్ అంగన్వాడీ టీచర్స్ హెల్త్ వర్కర్లతో కలిసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ పంచాయతీ సెక్రెటరీ ఇస్లావత్ సునేష్,వార్డు సభ్యురాలు సున్నం భద్రమ్మ బచ్చల చైతన్య కుమారి వార్డు సభ్యులు కీసరి రాజ్ కుమార్ అంగన్వాడీ టీచర్స్ వేప విజయా,మడకం రాధ,రమాదేవి,వట్టం జయ,రవ్వ వసంత,మహాలక్ష్మి ఆశ వర్కర్లు గూగుల్ జ్యోతి,కనితి జయ,సున్నం లక్ష్మీ,వరలక్ష్మీ, వివో ఏ స్వయం లలిత మరియు ముత్యం బిక్షం,కొమరం కృష్ణ,గడ్డం వెంకటేష్,సిగ శంకర్,సాంబ,శ్రీను,వెంకటేష్,తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ పై జిలుగు విత్తనాలు పంపిణీ చేసిన వట్టుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి కొప్పుల లక్ష్మి శేషారెడ్డి

ప్రజాదివాస్



ఆందోల్ నియోజకవర్గం అల్లాదుర్గ్ మండలం లో మన ప్రియతమ నాయకులు రాష్ట్ర వైద్య ఆరోగ్య అండ్ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ ఆదేశానుసారం వట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి కొప్పుల లక్ష్మి శేషారెడ్డి గారి ఆధ్వర్యంలో అల్లాదుర్గం మండల ఏవో రాజేష్ గారి అధ్యక్షతన అల్లాదుర్గం మండలంలో ఐబి చౌరస్తా దగ్గర జగదంబ ఫర్టిలైజర్ లో సబ్సిడీపై జీలుగు విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అల్లాదుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి, చిల్వర్ సర్పంచ్ శశి రెడ్డి, డిసిసి జిల్లా కార్యదర్శి అంజా గౌడ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్, ఏఈఓ విట్టల్ రావు, ఏ ఈ ఓ నవీన్ కుమార్ ,ప్రభు, రమేష్, అంబాదాస్, నాయకులు రైతులు పాల్గొన్నారు

# మానవాళికి ప్రకృతి పచ్చల హారం మంత్రి దామోదర రాజనర్సింహ

ప్రజాదివాస్




విచ్చుకున్న పుష్పాల పరిమళాల నడుగు! అందమైన ప్రకృతిలో ఒదుగుతున్న పుప్పొడి నడుగు! విత్తనాలతో మొలకెత్తి ఎదుగుతున్న మొక్కల నడుగు! పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవాలో తెలుపుతుంది! పుడమిపై పరుచుకున్న పచ్చల హారం! మానవుడు తలుచుకుంటే అవుతుంది హరితహారం! ప్రకృతితో మనిషి చేస్తాడు ఆనంద డోలహారం! వికృత చేష్టలై అవనిపై నరుని బ్రతుకు దూరం! ప్రకృతిని నాశనం చేస్తే మన జీవితంఅవుతుంది భారం! పర్యావరణం జీవన సౌలభ్యానికి మధుర సోపానం! చేజేతులా విషం చిమ్ముకుంటే ఎలా ఉంటుంది వనం! కాలుష్య రహితంగా మార్చాలంటే ఏకం కావాలి మనం! ప్లాస్టిక్తో పలుచ బడుతున్న పృథ్వి వేడెక్కి మానవుల జీవితాలను అధోగతి చేసిన వైనం! మూగజీవాలను సైతం ముప్పు తిప్పలు పెడుతున్న ప్లాస్టిక్ కోణం! చరాచర జీవులు పంచభూతాలతో ఇమిడి పరిపూర్ణత చెంది జీవించాలని కోరుతుంది ఈ లోకం! మానవా! నీ మనుగడ సాగాలంటే పర్యావరణాన్ని రక్షించుకో నీ జీవితాన్ని సంరక్షించుకో! ముందు తరాలకు స్ఫూర్తి నిచ్చి పర్యావరణాన్ని పాడు చేయకుండా పునీతుడవు కావాలి సుమా!ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు.సిలారపు దామోదర రాజనర్సింహ వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు .

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన మండల సర్వేయర్

సైదాపూర్ మండలం /ప్రజాదివాస్ జూన్ 05



కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల సర్వేయర్ కుమారస్వామి పదివేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. భీమదేవరపల్లి మండలం మాణిక్యపూర్ గ్రామానికి చుంచూ మహేందర్ అనే రైతుకూ సంబందించిన మూడు ఎకరాల భూమిని సర్వే చేయాలని రైతు దరఖాస్తు చేసుకుని మండల సర్వేయర్ కుమారస్వామి సంప్రదించారు. మండల సర్వేయర్ భూమి సర్వే చేసేందుకు రూ. 25 వేల లంచం డిమాండ్ చేసినట్లు తెలిందన్నారు. కాగా భూమి సర్వే చేసుటకోసం గత నెల 23న ఫోన్ పేం ద్వారా రూ.5వేలు తీసుకున్నారు. సర్వేయర్ తన ప్రైవేట్ అసిస్టెంట్ ద్వారా ఈనెల రెండున ఆకునూర్ గ్రామంలో రూ. 10వేలు తీసుకున్నాడు. మిగతా 10 వేలు ఇస్తేనే సర్వే చేస్తానని తెలపడంతో శుక్రవారం సోమారం చౌరస్తా వద్ద సర్వేయర్ కు 10వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. సర్వేయర్ కుమారస్వామి, అతని ప్రైవేట్ అసిస్టెంట్లు రాజేష్, వినీత్ రెడ్డి, ముగ్గురిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచయం ఉన్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

# అచ్చంపేటలో బిఆర్ఎస్ పార్టీ నాయకులకు అవగాహన కార్యక్రమం



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ కోసం పని చేసిన వారికి తప్పక గుర్తింపు ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం అచ్చంపేట ఇంచార్జ్ శుభప్రద్ పటేల్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని బి.కె ప్యాలెస్ లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోకల మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అచ్చంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సమన్వయ ముఖ్య నాయకుల సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ పార్టీగా ఏర్పడి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం 10 ఏళ్ల పరిపాలనలో ఎన్నో గొప్ప గొప్ప పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణను దేశంలోనే ప్రథమ స్థానంలో నేర్పిన తెలంగాణ ప్రదాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఈసారి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆన్లైన్ లో చేసుకోవాలని కెసిఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు పెద్ద మొత్తంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. త్వరలోనే అచ్చంపేట కి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జిని ఇవ్వాలని రాష్ట్ర నాయకత్వానికి తెలియజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అమినోద్దీన్, పిఎసిఎస్ చైర్మన్లు హనుమంత్ రెడ్డి, గురువయ్య గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్లు తులసీరాం, నర్సింహ గౌడ్, నాయకులు పర్వతాలు ముదిరాజ్, మను పటేల్, కుత్బుద్దీన్, రమేష్ రావు, అంతటి శివ మరియు అన్ని మండలాల పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి రోడ్లపై వీరంగం సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు

పెబ్బేరు ఎస్సై వెంకటేష్ గౌడ్

ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎస్పీ



సింగరేణి :కొత్తగూడెం ఏరియా లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం -2026 సందర్భంగా కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయం నందు పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ అటవీ శాఖ వారు కొత్తగూడెం ఏరియాలోని వి.కె. కోల్ మైన్లో హై డెన్సిటీ మిక్స్డ్ ప్లాంటేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్. అంకిత్ (ఐ.ఏ.ఎస్) , జిల్లా ఎస్పీ బి రోహిత్ రాజూ (ఐపి6ఎస్) సింగరేణి సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్ వి సూర్య నారాయణ , డైరెక్టర్ (పీ ఞ పీ) కె వెంకటేశ్వర్లు కొత్తగూడెం డిఎఫ్ఓ ,జి కిస్టా గవుడ్, అడ్వైజరీ ఫారెస్ట్రీ మోహన్ చంద్రా పర్గెన్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలేమ్ రాజు ,విచ్చేసి వికెసిఎం నందు మొక్కలు నాటా రు . ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యం వంటి సవాళ్లను ఎదుర్కోవడానికి విస్తృత స్థాయిలో మొక్కలు నాటడం అవసరమని తెలిపారు. నేడు నాటిన మొక్కలను సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించగలమని అన్నారు.సింగరేణి సంస్థ పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున హరితహారం కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని, గనుల ప్రాంతాలను పచ్చదనంతో నింపేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నదని డైరెక్టర్ (పీ ఞ పీ) కె వెంకటేశ్వర్లు తెలిపారు.ప్రతిఒక్కరు తమ భాద్యత గా భావించి పర్యావరణాన్ని పరిరక్షించినప్పుడే మన భావి తరాల వారు క్షేమంగా ఉండగలరని దానికి అందరూ సహకరించాలని ఆయన కోరారు .కార్యక్రమంలో వివిధ రకాల స్థానిక మరియు పర్యావరణానికి అనుకూలమైన మొక్కలను నాటి, వాటి సంరక్షణకు అధికారులు, ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులతో పాటుగా కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ వి. మల్లికార్జున్ రావు ,ఐ.ఎన్.టి.యు.సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ , ఉన్నతాధికారులు ,అటవీశాక విభాగం వికెసిఎం ఉద్యోగులు పాల్గొన్నార2

# ప్లాస్టిక్ నిషేధం కాగితాలకే పరిమితం..... ప్రజా ఆరోగ్యం పై ప్రభావం...

ప్రజాదివాస్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లో ప్లాస్టిక్ కవర్ల నిషేధం అమలు కావడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. చట్టం ఉన్నా అధికారుల పట్టింపు లేకపోవడంతో మార్కెట్లు, కూరగాయల షాపులు, చికెన్ సెంటర్లలో 75 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల నిషేధిత కవర్లను యథేచ్ఛగా వాడేస్తున్నారు. ఆదివారం సంతలో విచ్చలవిడిగా ఈ యొక్క ప్లాస్టిక్ వాడకం కొనసాగుతోంది. గతంలో కొంతకాలం ప్లాస్టిక్ నిషేధం బూర్గంపాడు మండలంలో పలు ప్రాంతాల్లో కొనసాగింది. ఐటీసీ కర్మాగారం కూడా ప్లాస్టిక్ నివారణకు వారి వంతు కృషి చేశారు గ్రామ పంచాయతీలు కూడా నిషేధం పట్ల నిబద్ధతతో పనిచేశారు. ప్రస్తుతం మళ్లీ ఎక్కడ చూసినా ప్లాస్టిక్ రాజ్యమేలుతోంది.

- డ్రైనేజీ బంద్: ప్లాస్టిక్ వల్ల కాలువలు మూసుకుపోయి వానలకు రోడ్లన్నీ చెరువులవుతున్నాయి
- అంటు వ్యాధుల భయం: నిల్వ నీటితో

దోమలు పెరిగి రోగాలు ప్రబలుతున్నాయని ఆందోళన

- తనిఖీలు లేవు: షాపుల్లో తనిఖీలు లేవు, జరిమానాలు అసలే లేవని ప్రజల ఆరోపణ



ప్లాస్టిక్ అమ్మే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, క్లాత్ బ్యాగులు, జూట్ బ్యాగులపై అవగాహన పెంచాలని పర్యావరణ ప్రేమికులు డిమాండ్ చేస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించాలని వార్డు ప్రజలు కోరుతున్నారు. నివారణ కోసం గ్రామపంచాయతీలు చొరవ చూపాలి...

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడంలో గ్రామపంచాయతీలు సంబంధిత అధికారులు స్వచ్ఛంద సంస్థలు వీటిపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు నిపుణులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తూ ఉన్నారు. తెలిసో తెలియకో ప్లాస్టిక్ వాడకం ఈ మధ్యకాలంలో ఎక్కువగా కొనసాగుతూ ఉంది. మండలంలో జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వాడకం తగ్గించడానికి చాలా వరకు కృషి చేశారు. కమిటీలు వేయటం గ్రామపంచాయతీలో అవేర్నెస్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కానీ ఇటీవల కాలంలో ఆ విధంగా చర్యలు లేకపోవడంతో విచ్చలవిడిగా ప్లాస్టిక్ అమ్మకాలు కొనసాగుతోంది ప్రాణాంతకం అని తెలిసినా కానీ వాటినే వాటితో ఉన్నారు అంటే తెలిసో తెలియకో జరుగుతోంది ఈ ప్రక్రియ దీనికి చెక్ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రోడ్లపై ఎక్కడ చూసినా చెత్తాచెదారంలో 90% ప్లాస్టిక్ కనిపిస్తోంది జంతువులు వాటిని ఆహారంగా స్వీకరించి అనారోగ్యం పాలై మృతి చెందిన పరిస్థితి కూడా ఉంది.

# పర్యావరణంపై అవగాహన కల్పించిన యోగ గురువు రామకృష్ణ

ప్రజాదివాస్



జూన్ 5వ తారీఖున ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా యోగా గురువు రామకృష్ణ పెనుబల్లి మండలంలోని పెనుబల్లి ఆయుష్ విభాగంలో ఉన్నటువంటి యోగా హాలు నందు అక్కడికి వచ్చినటువంటి యోగసాధకులుచే మొక్కలు నాటించి పర్యావరణం రక్షణ నేటి సమాజానికి ఎంత అవసరమో వారి మాటలలో తెలిపారు యోగా గురువు రామకృష్ణ మాట్లాడుతూ మానవాళికి లభించిన విలువైన సంపద పర్యావరణం దానిని భావితరాలకు భద్రంగా అందించాల్సిన బాధ్యత మన అందరిదీ ప్లాస్టిక్ వాడకం తగ్గించి నీటిని పొదుపుగా వినియోగించుకుంటూ అత్యధిక సంఖ్యలో మొక్కలు నాటి మనందరం పర్యావరణం పరిరక్షణకై పాటుపడాలని యోగ గురువు రామకృష్ణ చెప్పడం జరిగినది ఈ కార్యక్రమానికి ఆయుష్ విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాస్ నాయక్ యోగ ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి కుటుంబరావు శ్రీనివాసరావు అహ్మద్ గోపాలకృష్ణ రిటైర్డ్ టీచర్ బాబురావు విశాల సుజాత మరియు అనేకమంది యోగసాధకులు పాల్గొనడం జరిగింది

# హెచ్సీఏ వ్యవహారాలపై హైకోర్టు పర్యవేక్షణను కచ్చితంగా అమలు చేయాలని

ప్రజాదివాస్

తెలంగాణ క్రికెటర్ల విజ్ఞప్తి 2026: తెలంగాణకు చెందిన క్రికెటర్లు, మాజీ క్రికెటర్లు, మహిళా క్రికెటర్లు, కోచ్లు, సెలెక్టర్లు, క్లబ్ సభ్యులు మరియు ఇతర క్రికెట్ భాగస్వాములు కలిసి హైదరాబాదు క్రికెట్ అసోసియేషన్ ప్రతిపాదిత టీజీ 20 లీగ్ మరియు సంబంధిత పరిపాలనా అంశాలపై తక్షణ జోక్యం చేసుకోవాలని న్యాయమూర్తి పి.నవీన్ రావు (విరమణ పొందిన), సింగిల్ మెంబర్ సూపర్వైజరీ కమిటీ అధిపతి, బీసీసీఐ, సీఐడీ తెలంగాణ మరియు ఇతర అధికారులకు తుది ప్రాతినిధ్య పత్రం సమర్పించారు.తీర్పు ఆధారంగా సమర్పించబడింది. ఆ తీర్పులో హైకోర్టు స్ ఎం సికి విస్తృత అధికారాలు కల్పిస్తూ, హెచ్సీఏ తీసుకునే ప్రధాన నిర్ణయాలన్నీ స్ ఎం సి ఆమోదం మరియు పర్యవేక్షణకు లోబడి ఉండాలని స్పష్టం చేసింది. టీజి 20 గవర్నింగ్ కౌన్సిల్ నియామకాలు, ఆర్థిక లావాదేవీలు, బ్యాంకు ఖాతాలు, ఫ్రాంచైజీ ఒప్పందాలు, రూల్ 28 అనుసరణ, బీసీసీఐ అనుమతులు మరియు ప్రయోజనాల ఘర్షణ ప్రకటనలపై పూర్తి వివరాలు వెల్లడించాలని విజ్ఞప్తి చేశారు.హైకోర్టు పర్యవేక్షణ వ్యవస్థ అమలులో ఉన్నప్పటికీ గతంలో సమర్పించిన అనేక ఫిర్యాదులు, ప్రాతినిధ్యాలు ఇప్పటికీ పరిష్కారం కాలేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఏడు రోజులలోపు తగిన చర్యలు తీసుకొని పూర్తి వివరాలు వెల్లడించకపోతే, హైకోర్టు ఆదేశాల అమలు, పత్రాల వెల్లడింపు మరియు క్రికెట్ పరిపాలనపై న్యాయపరమైన పరిశీలన కోరుతూ హైకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలిపారు.

# ఉప్పునుంతల మండలం కంసాన్ పల్లి లో 99 రోజుల ప్రణాళిక కార్యక్రమం

### సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ తాసిల్దార్ రమేష్

ప్రజాదివాస్



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రణాళికలో భాగంగా కంసాన్ పల్లి గ్రామ సర్పంచ్ అధ్యక్షతన శ్రీమతి చిమర్ల లలిత వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని అన్ని రకాల సమస్యలపై చర్చించి వాటికి సంబంధించిన పరిష్కార మార్గాలను సూచించారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు డిప్యూటీ తాసిల్దార్ రమేష్, ఏఈ ఒ పి ఆర్ మహేష్, ఎలక్ట్రికల్ కొండలు, ఈఓపిఆర్డబ్ల్యు వెంకటేష్, ఆర్డబ్ల్యూఎస్ బలరాం పాటు వివిధ శాఖల అధికారులు ఉమామహేశ్వర టెంపుల్ డైరెక్టర్ కట్ట శేఖర్ రెడ్డి, ఉప్పునుంతల మండల పార్టీ అధ్యక్షులు శ్రీ కర్నె లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ పోలా జితేందర్ తో పాటు నూతనంగా ఎన్నుకోబడిన వార్డు మెంబర్లు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హామీ

ప్రజాదివాస్

కొత్త పెన్షన్లు గృహ నిర్మాణాలకు ప్రాధాన్యం గ్రామ త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం త్వరలో ప్రారంభం

నందిగామ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో మునగచర్ల గ్రామంలో గ్రామస్తులు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి అర్జీలు అందజేశారు ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రధానంగా కొత్త పెన్షన్లు గృహ నిర్మాణ పథకాలు త్రాగునీటి




సమస్యలు తదితర అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తంగిరాల సౌమ్య హామీ ఇచ్చారు కొత్త పెన్షన్లు మరియు హౌసింగ్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి అర్హులందరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని ఆమె తెలిపారు అలాగే గ్రామంలో కొన్ని దశాబ్దాలుగా కొనసాగుతున్న త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు త్వరలోనే ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపడతామని వెల్లడించారు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రజా దర్బార్ ద్వారా ప్రజలకు మరింత చేరువవుతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు కూటమి నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ

### ర్యాలీ లో పాల్గొన్న సర్పంచ్ మంజుల రాజారాం, నాయకులు రహీమ్,శంభు వెంకటరమణ

ప్రజాదివాస్



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మన్ననూర్ గ్రామంలో అటవీ శాఖ అతిథి గృహం నుండి గ్రామంలోని వివేకానంద చౌరస్తా వరకు ఎఫ్.డి.ఓ మరియు ఎఫ్ఆర్ఓ సవిత, ఎఫ్ఆర్ఓ లు ఫారెస్ట్ సిబ్బంది గ్రామ సర్పంచ్ ఇస్లావత్ మంజుల రాజారం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ రహీం, జిల్లా కాంగ్రెస్ నాయకులు సంబు వెంకటరమణ, సత్యనారాయణ, బాబిల్లి సెక్షన్ ఆఫీసర్ మరియు డివిజన్లో ఉన్న సిబ్బంది ప్రజలకు అర్థమయ్యే విధంగా పర్యావరణాన్ని కాపాడండి ప్రాణవాయువును పెంచండి ప్లాస్టిక్ ను వాడొద్దు అది క్యాన్సర్ కు కారణం అని స్లొగన్స్ ఇచ్చుకుంటూ ప్రజలను ప్రభావితం చేశారు. ప్లాస్టిక్ కాకుండా చెక్కతో మరియు క్లాత్ తో తయారు చేసిన అన్ని వస్తువులు దర్శనగా పెట్టి వచ్చిన అతిథులకు చెక్క పెన్నులు, విస్తరాకులు, జ్యూట్ బ్యాగులు అందజేశారు. ఇలాంటి వాటిని వాడి పర్యావరణాన్ని కాపాడండి అని ఈ సందర్భంగా ఎఫ్.డి.ఓ రామ్మూర్తి గారు తెలిపారు. అదే విధంగా ఫారెస్ట్ ఆవరణలో వివిధ రకాల మొక్కలను నాటించారు.

# పర్యావరణ పరిరక్షణే భావితరాల భద్రత జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. ప్రేమలత

### – ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగ జిల్లా కోర్టు ప్రాంగణం లో మొక్కను నాటిన న్యాయమూర్తి.

ప్రజాదివాస్

జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. ప్రేమలత మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని, ప్రకృతిని కాపాడడం ద్వారా భావితరాలకు సురక్షితమైన భవిష్యత్తును అందించవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించే బాధ్యతను స్వీకరించాలని పిలుపునిచ్చారు.అనంతరం న్యాయమూర్తి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. జిల్లా కోర్టు ప్రాంగణం నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న వారు పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన నినాదాలతో ప్రజలను



చైతన్యపరిచారు.ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు శాఖ అధికారులు, అటవీ శాఖ అధికారులు, ఎన్ జి ఓ, స్ , పారలీగల్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# గూడెప్పాడ్లో కోనోకార్పస్ చెట్లను నిర్మూలించాలి

ప్రజాదివాస్




ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా గూడెప్పాడ్ గ్రామంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో గూడెప్పాడ్ పంచాయితీ సెక్రటరీ సంపూర్ణకి గ్రామంలో ఉన్నటువంటి కోనోకార్పస్ చెట్లను తొలగించాలని సర్పంచ్ రమేష్ బాబు సమక్షంలో బీజేపీ వార్డ్ మెంబర్లు కందకట్ల లలిత, బలభద్ర దినేష్ , బలభద్ర మౌనిక లు వినతి పత్రం అందచేశారు, కోనోకార్పస్ చెట్ల వలన శ్వాస సంబంధిత సమస్యలు అలర్జీ, మరియు పర్యావరణ అసమతుల్యత ఏర్పడే అవకాశము ఉందని వాటిని దశల వారిగా తొలగిస్తూ వాటి స్థానంలో దేశీయ వృక్ష జాతుల మొక్కలను నాటి సంరక్షించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఓరుగంటికరుణాకర్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు, వార్డ్ మెంబెర్ రేమిడి బుచ్చిరెడ్డి, యువకులు కందకట్ల దిలీప్ మరియు బలభద్ర చిరంజీవి పాల్గొన్నారు.

# గుమ్మడం గ్రామంలో ఆర్ఓ మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

### – ప్రజారోగ్య పరిరక్షణకు బీఎస్ఆర్ మెమోరియల్ సొసైటీ మరో ముందడుగు

ప్రజాదివాస్

పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామంలో బీఎస్ఆర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో భుజాల సోమమ్మ, భుజాల రంగారెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఆర్ఓ మినరల్ వాటర్ ప్లాంట్‌ను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, టీడీపీ నందికొట్కూరు ఇన్‌చార్జ్ గౌరు వెంకటరెడ్డి, బీఎస్ఆర్ మెమోరియల్ సొసైటీ నిర్వాహకులు భువనేశ్వర్ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛమైన తాగునీటి అందుబాటు ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. కలుషిత నీటి కారణంగా అనేక వ్యాధులు ప్రబలుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామ ప్రజలకు నాణ్యమైన, శుద్ధి చేసిన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ఈ ఆర్ఓ మినరల్




వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.స్వచ్ఛమైన తాగునీరు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పునాది అని పేర్కొంటూ, ఈ ప్లాంట్ ద్వారా గుమ్మడం గ్రామ ప్రజలు తక్కువ ఖర్చుతో నాణ్యమైన తాగునీటిని పొందగలరని చెప్పారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు గ్రామీణాభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు,గ్రామ ప్రజాప్రతినిధులు,బీఎస్ఆర్ మెమోరియల్ సొసైటీ సభ్యులు, గ్రామ పెద్దలు,యువకులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

